## డిప్యూటీ ఆర్ఎంగా భూపతిరెడ్డి

తెలంగాణచౌక్, అక్టోబర్ 4: ఆర్టీసీ కరీంనగర్ డిప్యూటీ రీజనల్ మేనేజర్‌గా భూపతిరెడ్డి బుధవారం బస్టాండ్ కాంప్లెక్స్‌లోని తన చాంబర్‌లో పదవీ బాధ్యతలను నిర్వహించారు. ప్రస్తుతం డిప్యూటీ ఆర్ఎంగా పనిచేస్తున్న చందర్‌రావును బస్ భవన్‌కు బదిలీ చేశారు. నగరంలోని జోనల్ వర్క్‌షాపులో స్టోర్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న భూపతిరెడ్డి పదోన్నతిపై డిప్యూటీ ఆర్ఎంగా వచ్చారు. కాగా, బాధ్యతలు స్వీకరించిన తర్వాత భూపతిరెడ్డి, ఆర్ఎం సుచరితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

CHANGE OF NAME

★I, GOPU TIRUPATHI REDDY, S/o. Gopu Reddy, R/o. 3-44, Alugunur, Thimmapur, Karimnagar, TS. Changed My Name as GOPU THIRUPATHI REDDY, S/o. Gopu Reddy.
NT-318134

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం

200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి

50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

# 31,12,283

## ఇదీ 13 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల సంఖ్య

- ఓటర్ల తుది జాబితా విడుదల
- ఉమ్మడి జిల్లాలో రికార్డు స్థాయి పెరుగుదల

కరీంనగర్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ పెద్దపల్లి (నమస్తే తెలంగాణ): చైతన్యం వెల్లివిరిసింది. ఓటు హక్కు నమోదుపై ఉమ్మడి జిల్లా పరిధిలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరిలోనూ ఆసక్తి కనిపించింది. అంచనాలకు మించి 13 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో తమ పేర్లు నమోదు చేసుకున్నట్లుగా ప్రస్తుత గణాంకాలను బట్టి చూస్తే అర్థమవుతున్నది. నిజానికి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఏడాది కాలంగా ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టారు. గ్రామస్థాయి నుంచి నగర స్థాయి వరకు ఊరూవాడా తేడా లేకుండా ప్రత్యేక చాటింపు వేయించారు. దీంతోపాటు బూత్‌లెవల్‌లో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తూ.. ఓటరు జాబితాను ప్రచురిస్తూ.. గ్రామాల్లో చైతన్యం కల్పించారు. ఒక్కో బూత్‌కి ఒక్కో ఇన్‌చార్జిని నియమించి.. ఆ బూత్ పరిధిలో కొత్తగా నమోదైన వివరాలు, అలాగే తొలగించిన వివరాలపై ఎప్పటికప్పుడు ఆరా తీశారు. దీంతో క్షేత్రస్థాయి అధికార యంత్రాంగం పరిపూర్ణంగా పనిచేసింది. ఫలితంగా ఓటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగిందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### కొత్తగా 3.24 లక్షలకుపైగా ఓటర్లు

2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే.. ఈసారి 3,24,734 మంది ఓటర్లు పెరిగారు. నిజానికి గత జనవరిలోనే ఓటరు జాబితా విడుదల చేసినప్పుడు ఉమ్మడి జిల్లాలో అప్పటికి 1,85,496 ఓటర్లు కొత్తగా పెరిగారు. అప్పుడే రాజకీయ పార్టీలు పలు అనుమానాలు వ్యక్తం చేయగా, యంత్రాంగం నివృత్తి చేసింది. ఆ తదుపరి గతనెల 19 వరకు కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. దీనిపై అన్ని జిల్లాల్లోనూ విస్తృత స్థాయి ప్రచారం చేసింది. గత నెల 19 నాటికి 13 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కొత్తగా 1,37,646 దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ పూర్తి స్థాయిలో పరిశీలించిన యంత్రాంగం.. బుధవారం చివరి జాబితా విడుదల చేసింది. కొత్త జాబితా ప్రకారం చూస్తే ఉమ్మడి జిల్లాలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 3,24,734 ఓట్లు పెరిగాయి. ఉమ్మడి జిల్లా చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తంలో ఓట్లు పెరిగిన దాఖలాలు లేవు. కాగా, ఈసారి రామగుండం, కరీంనగర్ మినహా 11 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్నది.

### నాడు తగ్గి.. నేడు లక్షల్లో పెరిగి

నిజానికి గతంలోనూ ఓటు హక్కు కల్పించేందుకు విస్తృత కార్యక్రమాలు చేపట్టినా పెద్దగా చైతన్యం కనిపించలేదు. దీనికి నిదర్శనమే 2018 ఎన్నికలే. 2014తో పోలిస్తే 2018 ఎన్నికల సమయం నాటికి ఓటర్ల సంఖ్య పెరగాలి. కానీ, అలా జరగలేదు. 2014 ఎన్నికల సమయంలో ఉమ్మడి జిల్లాలో 13 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 28,27,556 ఓటర్లు ఉండగా, 2018 ఎన్నికల సమయానికి ఆ సంఖ్య 27,87,549కి తగ్గింది. అంటే ఈ రెండు ఎన్నికల మధ్య 40,007 మంది ఓటర్లు తగ్గారు. కానీ, ప్రస్తుతం 2018 ఎన్నికలు, 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు మధ్య మాత్రం 3,24,734 ఓటర్లు పెరగడాన్ని చూస్తే చైతన్యం వెల్లివిరిసినట్లు కనిపిస్తున్నది. ఏ కోణంలోచూసినా ఉమ్మడి జిల్లాలో ఈ సారి ఓటరు ప్రభంజనం కనిపించనున్నది.

**2014, 2018, అసెంబ్లీ ఎన్నికల సమయంలో నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటర్లు, తాజాగా బుధవారం (అక్టోబర్ 4)విడుదల చేసిన ఓటర్ల సంఖ్య వివరాలు ఇలా ఉన్నాయి.**

| క్రమ సంఖ్య | నియోజకవర్గం పేరు | 2014 ఓటర్ల సంఖ్య | 2018 ఓటర్ల సంఖ్య | తాజాగా విడుదలచేసిన ఓటర్ల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | కోరుట్ల | 2,18,368 | 2,16,074 | 2,36,726 |
| 2 | జగిత్యాల | 2,06,271 | 2,02,619 | 2,26,635 |
| 3 | ధర్మపురి | 1,98,534 | 2,06,701 | 2,24,591 |
| 4 | రామగుండం | 2,22,478 | 1,89,231 | 2,14,974 |
| 5 | మంథని | 2,10,232 | 2,06,715 | 2,30,306 |
| 6 | పెద్దపల్లి | 2,21,013 | 2,21,919 | 2,49,332 |
| 7 | కరీంనగర్ | 3,22,562 | 2,86,515 | 3,41,913 |
| 8 | చొప్పదండి | 2,04,776 | 2,12,276 | 2,29,346 |
| 9 | మానకొండూరు | 1,95,380 | 2,02,504 | 2,18,413 |
| 10 | హుజూరాబాద్ | 2,09,737 | 2,09,333 | 2,44,514 |
| 11 | వేముల వాడ | 1,86,476 | 1,92,702 | 2,18,160 |
| 12 | సిరిసిల్ల | 2,14,433 | 2,18,390 | 2,40,798 |
| 13 | హుస్నాబాద్ | 2,17,296 | 2,22,570 | 2,36,575 |
| మొత్తం | | 28,27,556 | 27,87,549 | 31,12,283 |

**బుధవారం విడుదల చేసిన ఎన్నికల జాబితా ప్రకారం ఆయా నియోజకవర్గాల్లో ఉన్న పురుషులు, మహిళలు ఇతరులు మొత్తం ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి.**

| క్రమ సంఖ్య | నియోజకవర్గం పేరు | పురుషులు | మహిళలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | కోరుట్ల | 1,13,030 | 1,23,692 | 04 | 2,36,726 |
| 2 | జగిత్యాల | 1,09,300 | 1,17,315 | 20 | 2,26,635 |
| 3 | ధర్మపురి | 1,09,963 | 1,14,622 | 06 | 2,24,591 |
| 4 | రామగుండం | 1,08,233 | 1,06,716 | 25 | 2,14,974 |
| 5 | మంథని | 1,13,828 | 1,16,458 | 20 | 2,30,306 |
| 6 | పెద్దపల్లి | 1,23,768 | 1,25,555 | 09 | 2,49,332 |
| 7 | కరీంనగర్ | 1,71,254 | 1,70,615 | 44 | 3,41,913 |
| 8 | చొప్పదండి | 1,11,197 | 1,18,141 | 08 | 2,29,346 |
| 9 | మానకొండూరు | 1,07,371 | 1,11,041 | 01 | 2,18,413 |
| 10 | హుజూరాబాద్ | 1,19,676 | 1,24,833 | 05 | 2,44,514 |
| 11 | వేములవాడ | 1,04,943 | 1,13,186 | 31 | 2,18,160 |
| 12 | సిరిసిల్ల | 1,17,872 | 1,22,920 | 06 | 2,40,798 |
| 13 | హుస్నాబాద్ | 1,17,165 | 1,19,406 | 04 | 2,36,575 |
| మొత్తం | | 15,27,600 | 15,84,500 | 183 | 31,12,283 |

# సభ విజయవంతం చారిత్రాత్మకం

- మంత్రి కేటీఆర్ హామీలపై హర్షం
- జగిత్యాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రైతులకు ఇబ్బంది లేకుండా మాస్టర్ ప్లాన్
- మెగా రైస్‌మిల్లు, కూల్‌డ్రింక్ కంపెనీ
- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్
- ప్రజాప్రతినిధులు, శ్రేణులకు కృతజ్ఞతలు



మాట్లాడుతున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్

జగిత్యాల, అక్టోబర్ 4: డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం, జగిత్యాలకే చారిత్రాత్మక ఘట్టమని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. కేటీఆర్ సభను విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలో జనాభా పెరుగుతున్న దృష్ట్యా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ హామీ ఇవ్వడంతో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపినట్లు అవుతుందన్నారు. సమీప గ్రామాల్లోని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, నష్టం కలగకుండా జిల్లా కేంద్రంలోని మాస్టర్ ప్లాన్ అమలుకు కృషి చేస్తామన్నారు. జిల్లాలో వరి సాగు ఎక్కువగా ఉంటుందని, రైతులకు అనుగుణంగా మెగా రైస్‌మిల్లు ఏర్పాటు హామీ హర్షణీయమన్నారు. జగిత్యాల మ్యాంగో మార్కెట్‌లో మామిడి ఉత్పత్తులు ఎక్కువగా వస్తాయని, దీని కోసం పెప్సీ, కోకాకోలా వంటి కంపెనీ ప్రతినిధులతో ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేయిస్తామని మంత్రి కేటీఆర్ చెప్పడం ఆనందంగా ఉందన్నారు. సభలో 3,722 డబుల్ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, 520 ఇండ్లకు నీటి సౌకర్యం సైతం ఇచ్చామని తెలిపారు. మిగిలిన ఇండ్లకు 30 రోజుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. లబ్ధిదారులు వారం రోజుల్లో కేటగిరీ-1 ప్రకారం ఆధార్, ప్రాసీడింగ్స్ పత్రాలు సమర్పించి రూ. 1,400 చెల్లించి కరెంట్ కనెక్షన్ తీసుకోవచ్చన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన కొంతమంది టెక్నికల్ సమస్యతో డబుల్ బెడ్రూంలకు అర్హత పొందలేదని, అలాంటి వారు అర్హులయ్యే విధంగా చూడాలని మంత్రిని కోరామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జుంబర్తి రాజ్‌కుమార్, చాంద్‌పాషా, కూతురు రాజేశ్, నాయకులు అరుముళ్ల పవన్, క్యాదాసు నాగయ్య, రిజ్వాన్, మతిన్, పురుషోత్తం రావు తదితరులున్నారు.


హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావుతో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల

## 6న కోరుట్లకు మంత్రి హరీశ్‌రావు

- వంద పడకల ఏరియా దవాఖానకు ప్రారంభోత్సవం
- మినీ స్టేడియంలో బహిరంగ సభ

కోరుట్ల, అక్టోబర్ 4: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం కోరుట్లలో పర్యటించనున్నారు. వంద పడకల దవాఖానను ప్రారంభించనున్నారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును కలిసి ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు. కాగా, వంద పడకల దవాఖాన ప్రారంభోత్సవం అనంతరం, స్థానిక మినీ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభలో మంత్రి పాల్గొననున్నారు. ఈ మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.